# Andhra Jyothi

## వచ్చేనెల 23న కానిస్టేబుల్ ఫైనల్ పరీక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలోని ఆయా విభాగాల్లో కానిస్టేబుల్ ఖాళీల భర్తీకి చేపట్టిన నియామక ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. ప్రిలిమినరీ, పీఈటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు అక్టోబర్ 23న(ఆదివారం) ఫైనల్ పరీక్ష నిర్వహించనున్నట్లు నియామక బోర్డు చైర్మన్ పూర్ణచంద్రరావు తెలిపారు.